https://www.sreechakranews.com

# శ్రీచక్ర



SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 330 | కర్నూలు | ఆదివారం, 14 ఏప్రిల్ 2024 | పేజీలు 11 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

- కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన
- సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్
- మోడీ, అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం

2

## సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లోకి మెదక్ బీజేపీ నేతలు

హైదరాబాద్, ఏప్రిల్13(శ్రీచక్ర):

అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి నాయకుల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కొందరు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు చేరగా.. శనివారం బీజేపీ నుంచి మరో ఇద్దరు లీడర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మక్తల్ బీజేపీ నేత జలంధర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పులిమామిడి రాజు, మక్తల్ నుంచి జలంధర్ రెడ్డిలు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు.



# అమరావతే.. మన రాజధాని



- హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తా
- ప్రజావేదికతో మొదలైన జగన్ విధ్వంసం
- ఎపిని సర్వనాశనం చేసిన దుర్మార్గుడు
- పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తా
- తాడికొండ ప్రజాగళం సభలో చంద్రబాబు

ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని హైదరాబాద్ ను మించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తే జగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

- గుంటూరు, శ్రీచక్ర



2

## దేవాదాయ ఉద్యోగులను దూరం పెట్టండి

- వారికి ఎన్నికల విధులు సరికాదు
- ఎన్నికల సంఘానికి పురంధేశ్వరి లేఖ

2



## సీఎం జగన్ పై రాళ్ల దాడి... ఎడమ కంటి వద్ద గాయం



ఏపీ సీఎం జగన్ పై విజయవాడలో దాడి జరిగింది. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సాగిస్తుండగా, సింగ్ నగర్ వద్ద ఆగంతుకులు రాళ్లు విసిరాడు. సమీపంలో ఉన్న స్కూలు భవనం పై నుంచి దూసుకొచ్చిన ఒక రాయి సీఎం జగన్ ఎడమ కంటి పైభాగాన బలంగా తాకింది. వెంటనే స్పందించిన వ్యక్తిగత వైద్య సిబ్బంది సీఎం జగన్ చికిత్స చేశారు. ఆ తర్వాత నొప్పితో బాధపడుతూనే ఆయన మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగించారు. కాగా, క్యాట్ బాల్ నుంచి విడిచిన రాయి వేగంగా దూసుకొచ్చినట్టు భావిస్తున్నారు. పోలీసులు స్కూలు భవనం పరిసరాల సీసీటీవీ ఫుటేజిని పరిశీలిస్తున్నారు. సీఎం జగన్ పర్యటిస్తున్న సమయంలో ఆ రోడ్డులో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన సమయంలోనే దాడి జరిగిందని భావిస్తున్నారు. సీఎం జగన్ పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లికి కూడా ఎడమ కంటి వద్ద గాయమైనట్టు తెలుస్తోంది.



## మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

- ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం
- 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్
- నేతన్నలకు పంగనామం పెట్టిన ఘనుడు బాబు
- చేనేత చెల్లెమ్మ లావణ్యకు మంగళగిరి టిక్కెట్ ఇచ్చా
- చేనేత కార్మికులతో ముఖాముఖిలో జగన్

ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు.

- శ్రీచక్ర, మంగళగిరి

2

## కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

- ఇండియా కూటమికి మంచి ఫలితాలు వస్తాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం



న్యూఢిల్లీ, ఏప్రిల్13(శ్రీచక్ర):

తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికలకంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్, ఏప్రిల్13(శ్రీచక్ర) :

హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రంగూడ ఎక్స్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పింది. దీంతో ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# అమరావతే మన రాజధాని

- హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తా
- ప్రజావేదికతో మొదలైన జగన్ విధ్వంసం
- ఏపిని సర్వనాశనం చేసిన దుర్మార్గుడు
- పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తా
- తాడికొండ ప్రజాగళం సభలో చంద్రబాబు



**గుంటూరు, ఏప్రిల్13(శ్రీచక్ర):**

ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని హైదరాబాద్ ను మించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తే జగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెయ్యి మంది జగన్‌లు వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదల్చలేరన్నారు. అమరావతి రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అమరావతి కోసం 29వేల మంది రైతులు 35వేల ఎకరాలు ఇచ్చారు. రాజధానికి కేంద్రం కూడా సహకరించింది. అమరావతిని కూడా హైదరాబాద్‌లా మారుద్దామని ప్రణాళికలు వేశాం. విజయవాడ, గుంటూరుతో కలిపి ఆదర్శ రాజధాని చేయాలనుకున్నాం. ప్రపంచదేశాలన్నీ అమరావతి వైపు చూడాలని ఆలోచించా. సంపద సృష్టించే కేంద్రంగా తయారు చేయాలనుకున్నా. జగన్ వచ్చాక రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారని మండిపడ్డారు. ఉపాధి కోసం యువత పక్క రాష్ట్రాలకు వెళు_న్నారు. రాజధాని అంటే పెద్దపెద్ద భవనాలు కాదు.. ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడుతూ తమాషాలు చేస్తున్నారు. అమరావతిని ఎవరూ కూడా ఇక్కడి నుంచి కదల్చలేరు. అసాధ్యాన్ని.. సుసాధ్యం చేయడమే తెలుగుదేశం పార్టీ సత్తా. మన రాజధాని అమరావతే. విశాఖపట్నం, కర్నూలును అభివృద్ధి చేస్తాం. గోదావరి జిల్లాలు గర్జిస్తున్నాయి.. ఆ జిల్లాల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అమరావతి ప్రజల సంబరాలతో పాటు.. జగనాసుర వధ కూడా జరుగుతుంది. జగన్ పోవాలి.. ప్రజలు గెలవాలని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆ పార్టీ నేతలకు కమిషన్లు ఇవ్వలేక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయి. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను మోసం చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు.. చేశారా?ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు ఇవ్వలేదు. బడికి రంగులు వేస్తే విద్యా వ్యవస్థ మారిపోతుందా? రూ.కోట్లు ఖర్చు పెట్టినా జగన్ సభలకు జనం రావడం లేదు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి పనితో పాలన ప్రారంభిస్తారు. కానీ, రూ. 10కోట్లతో కట్టిన ప్రజావేదిక కూల్చివేసి దుర్మార్గ పాలనకు తెరతీసారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రజలకు వైకాపాపై కక్ష తీర్చుకునే అవకాశం వచ్చింది. నేను సీఎంగా ఉంటే పోలవరం ఈ పాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తి చేశాక నదుల అనుసంధానం చేద్దామనుకున్నా. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వస్తుంది. జూన్ 4న ఇక్కడ విజయోత్సవాలు చేసుకుందాం. నేను, పవన్, మోదీ కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తాం‘ అని చంద్రబాబు భరోసా కల్పించారు. కేంద్రం అండతో అమరావతిని, ఏపిని అద్భుతంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# మంచినీటికి ఢోకా లేదు

- సోషల్ మీడియా వదదంతులు నమ్మొద్దు

**హైదరాబాద్, ఏప్రిల్13(శ్రీచక్ర):**

హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు ఢోకా లేదని, తగిన మోతాదులో కూడా నీళ్ళు అందిస్తున్నామని వాటర్ బోర్డ్ ఎం. డీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. క్షేత్ర స్థాయిలో నీళ్ళు సరిగ్గా అందించ కుండా జనాలను ఇబ్బంది గురిచేస్తున్న ముగ్గురు లైన్ మెన్ లను సస్పెండ్ చేశామని.. మరో 7 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చామని తెలిపారు. సోషల్ మీడియాలో నీళ్ళు లేక సప్లై చెయ్యడం లేదని వదంతులు క్రియేట్ చేస్తున్నారని వాటిని నమ్మొద్దని సూచించారు. వాటర్ ట్యాంకర్లతో రోజుకు 7 వేల ట్రిప్స్ ద్వారా నీళ్ళు అందిస్తున్నామని సుదర్శన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల దోపిడీ పై రెవెన్యూ శాఖ దృష్టి సాధించిందని తెలిపారు. నల్లా కనెక్షన్లు 15 లక్షల ఉంటే..30 వేల కనెక్షన్స్ నుంచి మాత్రమే వాటర్ టాంకర్ బుకింగ్స్ వస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో నీళ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని ఫేక్ ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని వాటర్ బోర్డ్ ఎం. డీ సుదర్శన్ రెడ్డి సూచించారు.

# తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు

- హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం
- ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ఆరోపణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్13(శ్రీచక్ర):**

తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చిన వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసుకునేందుకు తీహార్ జైలు పరిపాలనా యంత్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించలేదని, కిటికీ గుండా మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజ్రీవాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ నుంచి హక్కులను లాగేసుకోవద్దని తాను ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థిస్తున్నానని సంజయ్ సింగ్ అన్నారు.



# నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

- కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన
- సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్
- మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం

**న్యూఢిల్లీ, ఏప్రిల్13(శ్రీచక్ర):**

సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు.వాటన్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. ‘సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్‘ అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు ’న్యాయ పత్ర’ పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

# దేవాదాయ ఉద్యోగులను దూరం పెట్టండి

- వారికి ఎన్నికల విధులు సరికాదు
- ఎన్నికల సంఘానికి పురంధేశ్వరి లేఖ

**అమరావతి, ఏప్రిల్13(శ్రీచక్ర):**

దేవాదాయ శాఖ సిబ్బందికి ఎన్నికల విధులను అప్పగించ వద్దంటూ బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు శనివారం నాడు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆమె లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లు, బ్యూరోక్రసీలోని కొందరు ఉన్నతాధికారులు కలిసి సీఈఓ ముకేష్ కుమార్ మీనాకు సూచించినట్లు తెలిసిందని చెప్పారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలకు దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను ఏనాడూ వినియోగించుకోలేదని గుర్తుచేశారు. ఈ విషయంలో గతంలో ఎన్నికల విధుల్లో పనిచేసిన అధికారుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవాదాయ శాఖ సిబ్బంది సాధారణంగా తమ పరిధిలోని దేవాలయాల్లో రోజువారీగా పరిపాలనా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. పరిపాలనలో ఏదైనా అంతరాయం ఏర్పడితే భక్తులు ఇబ్బందులు పడతారన్నారు. ఆలయాల్లో నిర్దిష్ట విధులను, ఆగమ శాస్త్ర మార్గదర్శకాలను ఆమోదించడం ద్వారా వాయిదా వేయలేరని చెప్పారు. దేవాదాయ శాఖ సిబ్బంది అంతా హిందూ మతానికి చెందినవారే ఉన్నారని తెలిపారు. వారిని ఎన్నికల విధుల్లో నియమిస్తే ఒక మతానికి చెందిన వారి సేవలను మాత్రమే వినియోగించుకుంటున్నారని నిరాధార ఆరోపణలు వస్తాయన్నారు. ఏప్రిల్, మే, జూన్ కాలం ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుందని వివరించారు. ఇక్కడ ఉగాది, శ్రీరామనవమి, చందనోత్సవం, నృసింహ జయంతి, బ్రహ్మోత్సవాలు, గ్రామ దేవత వార్షిక వేడుకలు మొదలైన అనేక పండుగలు వస్తాయని గుర్తుచేశారు. దేవాదాయ శాఖల సిబ్బంది వివిధ దేవాలయాల్లో నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవుల సీజన్ కావడంతో ఏపీ వ్యాప్తంగా చాలా మంది తీర్థయాత్రలు, వారి స్వగ్రామాలను సందర్శిస్తుంటారన్నారు. అందువల్ల దేవాలయాలను వెళ్లే యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఆలయాల్లో యాత్రా సౌకర్యాలను పర్యవేక్షించడానికి దేవాదాయ శాఖ సిబ్బంది గణనీయమైన సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందన్నారు. వేసవి సెలవులతో ప్రతి జిల్లాలో వేలాది మంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని.. వారికి ఎన్నికల విధులు కేటాయిస్తే బాగుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఇది సెలవు సమయం, దేవాదాయ శాఖ సిబ్బందికి ఇది చాలా అత్యవసర సమయం అని చెప్పారు. ఎన్నికల్లో దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు.

# మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

**మంగళగిరి, ఏప్రిల్13(శ్రీచక్ర):**

ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇంటి స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబుని నిలదీయాలన్నారు. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. అందుకు భిన్నంగా తాను నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ది జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. . నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ది జరిగిందన్నారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది. 50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చె÷-లలెమ్మెకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ది జరిగింది. నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. గత చంద్రబాబు పాలనను మీరు చూశారు. 58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడు. 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నాను. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదన్నారు. చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడు. 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోండి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం. గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారు. 2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వచ్చారని విమర్శించారు. మంగళగిరిలో చేనేతలు ఎక్కువ.. అందుకే ఆర్కేతో మాట్లాడి చేనేత కుటుంబానికి చెందిన నా చెల్లెమ్మ మురుగుడు లావణ్యకి టికెట్ ఇచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వైపు చంద్రబాబు ఆయన కొడుకు ఏం చేస్తున్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వాళ్లే నిలబడి కోట్లకి కోట్లు డబ్బు ఖర్చు చేస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. కుప్పంలోనూ బీసీలు ఎక్కువగా ఉన్నా అక్కడ కూడా ఇదే పరిస్థితి. తేడా గమనించమని కోరుతున్నానని సీఎం జగన్ తెలిపారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వస్తున్నారని సీఎం జగన్ వివరించారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ





● నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని దీవించండి

పెద్దకడబూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో వైసీపీ దూసుకుపోతుంది. శనివారం పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు, రంగాపురం గ్రామాలలో వైసీపీ నేతలు జెడ్పీటీసీ రాజేశ్వరి, గ్రామ సర్పంచులు అనసూయమ్మ, లక్ష్మీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నేతలకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, విజేయేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాలు అభివృద్ధికి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డికి పట్టం కట్టాలన్నారు. ఏ కష్టమొచ్చినా పిలిస్తే పలికే బాలనాగిరెడ్డి కావాలో కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు అన్న చందంగా రాజకీయ పరిజ్ఞానం లేని టీడీపీ అభ్యర్థి కావాలో ఆలోచించుకోవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే విధంగా జగన్ మరింత మెరుగైన పాలన అందిస్తారని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు వైసీపీ ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ వైసీపీ నాయకులు మాధవరెడ్డి నారాయణప్ప, జాము అంజినయ్య, జాము కామయ్య నాగరాజు, లక్ష్మన్న, బజారి , నాగప్ప, నాగేంద్ర, ప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మీ సేవకుడిగా పని చేస్తా





● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

పెద్దకడబూరు, ఏప్రిల్ 12 (శ్రీచక్ర) :

మంత్రాలయం ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే మీకు సేవకుడిగా, మీ కుటుంబంలో ఒకడిగా పని చేస్తానని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని తారాపురం, రంగాపురం, చిన్నకడబూరు, మేకడోణ, నౌలేకల్, ముచ్చిగిరి, కల్లుకుంట గ్రామాలలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డితోపాటు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లు ఎమ్మెల్యేగా పని చేస్తున్న బాలనాగిరెడ్డి గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడబూరు కౌతాళం, మంత్రాలయం మండలాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విభజించుకొని దోచుకోవడం తప్పా అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. బీసీలకు చంద్రబాబు టికెట్ ఇచ్చిన మరుక్షణమే బాలనాగిరెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎమ్మెల్యే మాత్రం బయటకు గాంభీర్యంతో మాట్లాడుతున్నారని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో ప్రజలను మోసం చేశారని, అలాంటి జగన్ కు, ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకోని బాలనాగిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలకు చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీలందరూ ఐక్యంగా కృషి చేసి టీడీపీకి ఓటు వేసి బాలనాగిరెడ్డికి ఓటమి రుచి చూపించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రాలయం ఎమ్మెల్యే ఒక్క అవకాశం ఇవ్వాలని 5 ఏళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. మంత్రాలయంలో నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న బీసీ ఓటర్ల సత్తా ఏమిటో చూపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే చంద్రబాబు అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, కోడిగుడ్ల ఏసేపు, హనుమంతరెడ్డి, విజయ్ కుమార్, తలారి అంజీ, మీసేవ ఆంజనేయులు, గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, దశరథ రాముడు, సుక్క నరసన్న, డీలర్ నరసప్ప, మహదేవ, హజరత్ వలి, రాఘవరెడ్డి, నరశింహులు, నాగేష్, ఈరన్న, దాసప్పరెడ్డి, తాయన్న, సర్దార్ బాషా, బొగ్గుల నరసన్న, సుధాకర్, రామన్న, సందీప్, వీరేష్ గౌడ్, మల్దకల్ , ముక్కన్న, జనసేన పార్టీ నాయకులు గణేష్ ప, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకే మన ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కల్లూరు, ఏప్రిల్ 13(శ్రీచక్ర) :

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం పర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి నిర్వహించారు. శనివారం ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని చెబుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పర్ల గ్రామంలోని మరియు కల్లూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలం, చిన్న కొట్టాల గ్రామంలో పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడి





కల్లూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్న కొట్టాల గ్రామం లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును మంచి కోసం వినియోగించాలని.. అభివృద్ధి కావాలి అంటే టీడీపీ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందరూ తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకే వేసి గెలిపించాల్సిందిగా కోరుకున్నారు.

# ఐదేళ్లలో చేసింది కోడి గుడ్డంత.. చెప్పుకునేది కొండారెడ్డి బురుజంత

● 14వ వార్డు బుధవారపేటలో భరోసా యాత్ర కార్యక్రమం
● టీడీపీ అభ్యర్థి టీజీ భరత్




కర్నూలు, ఏప్రిల్ 13(శ్రీచక్ర):

ఈ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చేసింది కోడి గుడ్డంత అయితే.. చెప్పుకునేది కొండారెడ్డి బురుజు అంతని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ఎద్దేవా చేశారు. శనివారం నగరంలో 14వ వార్డు బుధవారపేటలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి తన ఆరు గ్యారెంటీల కరపత్రాలను అందించారు. గ్యారెంటీలను వివరించి.. ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ వైసీపీ పాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. సంక్షేమ పథకాల రూపంలో ఒక చేత్తో డబ్బులు ఇస్తూనే.. నిత్యావసర సరుకులు ధరలు, పన్నులు పెంచి మరో చేత్తో డబ్బులు మొత్తం లాగేసుకుంటున్నారని మండిపడ్డారు. కోట్లాది రూపాయలతో కర్నూలులో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నేతలు.. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ వీధికి వెళ్లినా సమస్యలు తప్ప.. అభివృద్ధి కనిపించడం లేదన్నారు. హంద్రీ నదిని మొత్తం వ్యర్థాలతో నింపేశారని.. దీంతో ప్రజలు అంటు వ్యాధుల బారిన పడాల్సి వస్తుందన్నారు. అందుకే ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూలు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తాను గెలిచిన తరువాత ఐదేళ్లలో శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు పర్యటనకు వచ్చిన టీజీ భరత్‌కు మహిళలు, వృద్ధులు, యువకులు సమస్యలు మొరపెట్టుకున్నారు. వర్షం వస్తే చాలు మురుగు నీరు మొత్తం ఇళ్లలోకి వచ్చేస్తుందని తెలిపారు. ఈ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. సమస్యలకు నిలయంగా మారిన కర్నూలును అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జకియా అక్సారీ, మాజీ కార్పొరేటర్లు అబ్బాస్, రామాంజినేయులు, జనసేన పార్టీ రాష్ట్ర ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఛైర్మన్ రేఖా, పవన్, టిడిపి యువ నాయకులు కరిముల్లా, రియాజ్, షేక్, మెహబూబ్, శ్యామ్, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చెంచురామయ్య వర్ధంతి






- పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు నాయకులు అభిమానులు

**ఉదయగిరి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మాజీ శాసన సభ్యులు గండిపాలెం జలాశయ సాధన కర్త స్వర్గీయ పొన్నెబోయిన చెంచు రామయ్య 22 వ వర్ధంతిని శనివారం నాడు చెంచు రామయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆయన తనయుడు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నె బోయిన చెంచల బాబు యాదవ్ తండ్రి చెంచు రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సురేష్ , మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, మాజీ ఎంపీపీలు మద్దసాని వెంకటేశ్వరరావు, శ్రీ కుర్తి రవీంద్రబాబు పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి మొట్ట మొదటి బి సి శాసన సభ్యులు అయిన చెంచురామాయ్య అప్పట్లోనే ఈ ప్రాంత రైతులు ప్రజలు పరిస్థితి గుర్తించి గండిపాలెం జలాశయం నిర్మాణానికి చేశారని 1972నుంచి 1982వరకూ ఆయన శాసన సభ్యునిగా పని చేసారని పట్టిన పట్టు వీడకుండా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించి అప్పటి ముఖ్యమంత్రి వర్యులు జలగం వెంగళరావు తో 1975 వ సంవత్సరం ఆగస్టు నెలలో శంకుస్థాపన చేయించారని అన్నారు. 1979లో రెండు టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు పూర్తి అయిందని దాని ఫలితంగా 18 వేల ఎకరాలు వరికుంటపాడు, ఉదయగిరి మండలాల్లో ఆయకట్టు పారుదల రావడంతో పాటు 35 గ్రామాలకు తాగునీటి సమస్య కూడా తీరిందని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో అనేకమందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సిఫార్సులు చేశారని తద్వారా నియోజకవర్గంలో అనేకమంది ఉద్యోగస్తులు ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలో గ్రామాలలో రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు.2002లో ఆయన కన్నుమూసిన అనంతరం 2004 సంవత్సరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని 2005 సంవత్సరంలో గండిపాలెం ప్రాజెక్టుకు పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయంగా నామకరణం చేశారని తెలిపారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో కొనసాగిన ఏ శాసనసభ్యులు కూడా నియోజకవర్గ ప్రజలకు శాశ్వతమైన పని చేయలేదని ఒక్క చెంచు రామయ్య మాత్రం ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

**తండ్రి చెంచురామయ్య బాటలోనే తనయుడు చంచల బాబు యాదవ్..**

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి మండలం నుండి జడ్పిటిసిగా ఎన్నికై అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ గా నియోజవర్గానికి అలాగే జిల్లాకు తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటికి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో నూతన బోర్లు మంజూరు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చారు. అలాగే గ్రామ గ్రామానికి రహదారులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో జిల్లా పరిషత్ నిధుల ద్వారా రహదారులు నిర్మాణం చేపట్టారు. తద్వారా నియోజకవర్గ ప్రజలకు గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం సులభతరం చేశారు. తండ్రి ఆశయాలు అనుకూలంగా నియోజకవర్గంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లక్ష్యంగా అనే పనులు మంజూరు చేసి నియోజకవర్గానికి నూతన అభివృద్ధికి శ్రీకారం చుట్టారు పలువురు నేతలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ అన్నారు. భవిష్యత్తులో కూడా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని చెంచు రామయ్య ఆశయాలను కొనసాగే విధంగా చూడాలని పలువురు తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చెంచురామయ్య బాటలోనే నియోజకవర్గంలో తనదైన శైలిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ అంకితభావంగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు చేస్తున్నారని అన్నారు.

**చెంచురామయ్య బాటలోనే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..**

గత రెండేళ్లుగా నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వింజమూరు ప్రధాన పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఐదు రూపాయలకే రుచికరమైన నాణ్యమైన భోజనం అందిస్తున్నారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ కొనియాడారు. అంతేకాకుండా నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ అనేకమంది జీవితాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం, అనారోగ్య బాధితులకు తన వంతు ఆర్థిక సహాయం అందించి ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతున్నారని అంతేకాకుండా యువతి యువకులకు వృత్తి విద్య కోర్సులు టైలరింగ్ బ్యూటీషియన్ డ్రైవింగ్ తదితర నైపుణ్యా శిక్షణ తరగతులు ఉచితంగా అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా అవ్వ తాతలకు అనేకమందికి ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందించడం అలాగే మెగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలు మైనారిటీలు జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అటువంటి వ్యక్తి నేడు ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం మన అదృష్టమని అందువలన ఆయన నియోజకవర్గ నుంచే అత్యధిక మెజారిటీతో గెలిపించి చెంచు రామయ్య ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న జిల్లా నాయకురాలు అరుణ,చల్లా ప్రసాద్, రమణారెడ్డి, జల్సా యాదవ్, మారినేని రామకృష్ణ, పాముల మహేష్, వరుకుటి రామ్మోహన్, మా భాష, జనసేన నాయకులు కాశీరాం, బిజెపి నాయకులు తిరుపతయ్య, చల్లకులుచు తిరుపతయ్య, తదితర మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పెంచలకోనలో వైభవోపేతంగా స్వామివారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం



**రాపూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా రాపూరు మండలం లోని పెంచలకోనలో స్వయంబుగా వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శని వారం శుభ సందర్భంగా స్వా మివారి అమ్మవార్లకు ప్రత్యేక పుష్ప లంకరణతో ఆలయ ప్రధాన అర్చకుల చేత వేద మంత్రోత్సవాలతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆకర్షితులై వారు వైఎస్సార్సీపీలో చేరుతు న్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17, 18 వార్డుల నుంచి 100 కుటుంబాలకు చెందిన వారు ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వాంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘన విజయానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధికి అందరూ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, వైఎస్సార్సీపీకి ఉన్న ప్రజాబలాన్ని ఢీకొట్టడం ప్రతిపక్ష పార్టీలకు సాధ్యమయ్యే పనికాదని గ్రహించడం వల్లే మొత్తం పార్టీలన్ని మూకుమ్మడిగా కూటమిగా ఏర్పడి 2024 ఎన్నికలకు వస్తున్నాయని, ఎంత మంది కలిసోచ్చినా ప్రజాబలంతో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్సీపీ 175 సీట్లు గెలిచి తీరుతుందని పేర్కొన్నారు.

## తమ్ముడు గెలుపు కోసం అన్న వెంకట్ వదిన రుక్మిణి ఇంటింటి ప్రచారం

- టిడిపి ప్రచారంలో దూసుకుపోతున్న కోడలు మేఘన



**ఉదయగిరి/వరికుంట, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**



ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం అన్న కాకర్ల వెంకట్, వదిన కాకర్ల రుక్మిణి, కోడలు కాకర్ల మేఘనాలు ఇంటింటి ప్రచారంలో నిర్వహిం చారు. తమ్ముడు గెలుపు కోసం అన్న వదిన కోడలు నిరంతరం ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ శ్రమిస్తున్నారు.నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో పల్లె పల్లెకు తిరుగుతున్నారు. కాకర్ల సురేష్ ను ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజా సేవకుడు, అభాగ్యులకు ఆపద్బాంధవుడు, అన్నదాన ప్రభువు, పేదల పాలిటి పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ఆడపడుచులకు అన్నదమ్ముడు, రైతన్నలకు రైతు బిడ్డగా నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో విశేష సేవలు అందించి తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ఎంతో మందిని ఆదుకున్న కాకర్ల సురేష్ ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థిస్తున్నారు.అందులో భాగంగా వరికుంటపాడు మండలం లోని జడదేవి పంచాయతీ పరిధిలోని జడదేవి కాకోల్లువారిపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని ప్రార్థించారు. సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం అని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసిన నేత నారా చంద్రబాబు నాయుడు అని ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజా సేవకులు నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు, అభిమానులు జనసైనికులు, బిజెపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఆనం ఇంటింటా ప్రచారం





**ఆత్మకూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గం లోని ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని సత్రం సెంటర్ వద్ద నుండి ఆత్మకూరు బస్టాండ్ వరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి మానిక ఓటర్లు హారతి కర్పూరాలతో రామనారాయణరెడ్డి అని స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక ఓటర్లకు వారి మద్దతును కూడా ఆయన వెంట కలిసి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఆత్మకూరు మున్సిపాలిటీకి సంబంధించి ఎన్నికల ప్రచారం నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకారం అందించ అందించాలని ఆయన కోరారు.మే నెల 13వ తేదీ జరగబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి. ఒక్కొక్కరికి రెండు ఓట్లు అవకాశం ఉంటుందని ఒకటి అసెంబ్లీకి రెండు పార్లమెంటుకి. ఒక్కొక్కరికి రెండు ఓట్లు వేసేందుకు అవకాశం కలుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఓటరు సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని ఆనం కోరారు. ఓటర్ తమ ఓటు హక్కును అవినీతి అక్రమాలు పాల్పడే వారికి కొమ్ము కాస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలనకు ఓటు వేస్తారా....అని ఓటర్ను అడిగిన సమయంలో స్థానికరంతా కూడా వేయ్యము వెయ్యము అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతి అక్రమాలకు అంతులేని విధంగా ప్రజల ధనాన్ని దోచుకున్న ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆనం రామనారెడ్డి తెలిపారు. ఆయన పాలనకు సంబంధించి మద్యం నిషేధిస్తామని చెప్పి మద్యానికి సంబంధించి ఎండి అయిన వాసుదేవర్ రెడ్డి ఎన్నికల కమిషన్ విచారణ జరిపి వాసుదేవరా రెడ్డిని వేరే శాఖలకు బదిలీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నలశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ప్రజలంతా విసుగు చెందారని కొత్త ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని ప్రతి ఒక్క ఇందుకు సహకారం అందించి విజయం చేకూరి అందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అధికార ప్రతినిధి కర్నాటి అందం రెడ్డి మాట్లాడుతూ. ఈటెగల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులనుగెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించేందుకు కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ. తెలుగుదేశం పార్టీ. భారతీయ జనతా పార్టీ. నాయకుడు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానం - కర్నూలు ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి






**కర్నూలు, ఏప్రిల్ 13(శ్రీచక్ర) :**

కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో కృష్ణవేణి (38 )ఏళ్ల %ూ%ం పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మహిళ శనివారం బ్రెయిన్ డెత్ జరిగింది.ఆ మహిళ నుంచి అవయవాలను సేకరించడం జరిగింది. ఈ మహిళ బ్రెయిన్లో బ్లీడింగ్ అయ్యి బ్రెయిన్ డెత్ అయింది.. వాళ్ళ కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేసేందుకు అంగీకరించారు. జీవన్దాన్ సభ్యులు ఆమె యొక్క గుండెను తిరుపతి పద్మావతి ఆసుపత్రికి, కాలేయాన్ని స్విమ్స్ తిరుపతి ఆసుపత్రికి కేటాయించారు.. అదేవిధంగా ఒక కిడ్నీని కిమ్స్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి, ఒక కిడ్నీని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అలాట్ చేశారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నుంచి నెఫ్రాలజీ, యురాలజీ వైద్య బృందంతో పాటు గుండె వైద్యుల బృందం కూడా గుండెను తొలగించే సభ్యులుతో పాల్గొన్నారు. స్విమ్స్, పద్మావతి ఆసుపత్రి నుంచి ఇందుకోసం సపరేట్గా వైద్య బృందాలు వచ్చాయి. కాలేయము మరియు గుండెను స్పెషల్ గా హెలికాప్టర్ ద్వారా కర్నూలు నుంచి తిరుపతికి తీసుకెళ్లారు.. దీనికి పోలీసు వారి సహకారంతో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడం జరిగింది. తరువాత కర్నూలు ఆసుపత్రిలో ఒక కిడ్నీ ఫెయిల్యూర్ పేషెంట్ కు యూరాలజీ నిపుణులు డాక్టర్ సీతారామయ్య, నెఫ్రాలజీని నిపణులు, మత్తుమందు నిపణులు గుండె వైద్యుల నిపుణులు డా. ప్రభాకర్ రెడ్డి కలిసి కిడ్నీ మార్పిడి చేయడం జరిగింది. ఈ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. ఈ విధంగా కర్నూల్ లో ఆసుపత్రిలో రెండవ కడావరిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగింది.. ఇంకా మన దగ్గర కాలేయము, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి కూడా జరగాల్సి ఉంది.. అది కొంచెం ఖర్చుతో కూడుకున్న పని అయినా కొన్నాళ్లలో అది కూడా పూర్తి అవుతుందని ఆశాభావంతో వైద్యుల బృందం.

# మంచి చేసే వారిని ప్రోత్సహించాలి

- కర్నూలు టిడిపి అభ్యర్థి



**కర్నూలు, ఏప్రిల్ 13(శ్రీచక్ర):**

సమాజంలో మంచి పనులు చేసే వారిని గుర్తించి ఆదరిస్తే వారు మరిన్ని మంచి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూల్ నగరంలోని కుమ్మరి వీధిలో ఉన్న శిరిడి సాయిబాబా సమేత శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 16 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఉట్ల రమేష్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో గత 16 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసే వారిని ప్రతి ఒక్కరు గుర్తించి ఆదరించాలని సూచించారు. దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు టి.జి భరత్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి నాగరాజు పాల్గొని టి.జి భరత్ తో కలిసి భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చెన్నా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ 45 కుటుంబాలు



**పెద్దకడబూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని తారపురం గ్రామంలోని వైసీపీకి చెందిన 15 బీసీ కుటుంబాల కార్యకర్తలు బజారి, రామకృష్ణ, మోహన్, వీరేష్, తిరుమల, చంద్ర, శాంతన్న, ఆనంద్, గిడ్డయ్య, లక్ష్మన్న, నరసింహులు శివరాజ్, తిక్కన్న శనివారం టీడీపీలో చేరారు. ముచ్చిగిరి గ్రామంలో వైసీపీకి చెందిన 30 కుటుంబాల కార్యకర్తలు కురువ మహాదేవ, సీమన్న గారి వీరేష్, బల్లెకల్ హుసేని, తిమ్మన్నగారి లక్ష్మారి, జొల్లా పరిషప్ప, ధర్మరాజు, దొంగిరప్ప, హాజీలింగ , చాకలి మూర్తి, శుకన్నగారి రాజు, హొూతురు ఈరన్న, పోతప్పగారు లింగమయ్య, ముక్కిరప్పగారి ఈశ్వర్, గౌరన్న, కమ్మరి పానప్ప, చుక్క పరిషప్ప, చిన్న బీరప్ప, మొండమ్మగారి కాసిం, బెలగల్ రంగయ్య, చిన్నన్న, రాముడు, పులిగిరి నర్సప్ప, రాగిపాటి నర్సప్ప, కపటి వీరేష్, కురువ ఆనంద్, సుంకేసుల నరసింహులు, పూజారి నర్సప్ప, కురువ అయ్యప్ప, ఉప్పరి నరసప్ప, ధనుంజయగారి బసవ, మాలపల్లి నరసప్ప, గోట్టయ్యగారి బసవరాజు, చాకలి దస్తగిరి, మోకాల ఉరుకుందు, బెల్లమయ్య గారి నాగరాజు టీడీపీలో చేరారు. మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, అంజినీరెడ్డి, హనుమంతు, రఘు, హనుమంతరెడ్డి, రంగన్న, ముచ్చిగిరి ఈరన్న, వెంకటేశ్, రాముడు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎం, వీవీ ప్యాట్స్‌కు భద్రత



**మంత్రాలయం, ఏప్రిల్ 13,(శ్రీచక్ర) :**

నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అధికారులు శనివారం భద్రపరిచారు. జిల్లా కేంద్రమైన కర్నూలు నుంచి తీసుకొచ్చిన నియోజకవర్గకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్ అలాగే వీవీ ప్యాట్స్ ను స్థానిక పరిమళ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో రాజకీయ ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఆర్వో మురళి, మంత్రాలయం తహసీల్దార్ శ్రీధర మూర్తి, సీఐ ఎరిషావలి, పెద్దకడుబూరు తహసీల్దార్ సురేష్ భద్రపరిచారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి, బీజేపీ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి కుమారుడు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నాయకులు-రాం



**కర్నూల్, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డి.విష్ణువర్ధన్ రెడ్డి నీ మా నాయకుడు గౌరు వెంకటరెడ్డి సూచన మేరకు విష్ణువర్ధన్ రెడ్డి సి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కోడుమూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి దస్తగిరి గారి గెలుపుకు రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ మరియు నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాయలసీమ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు అందరం కలిసి పనిచేస్తామని.. త్వరలో కోడుమూరు నియోజకవర్గంలో ఉన్న రాయలసీమ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు మరియు స్నేహితులందరిని తెలుగుదేశం పార్టీలో చేర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తాను





**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

కర్నూలు ప్రజలకు అందుబాటులో ఉండి వారు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థి ఎం. శ్రీహర్ష అన్నారు. శనివారం నగరంలోని సంకల్ బాగ్ పరిసర ప్రాంతంలో ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రజలు చాలా సమస్యలతో అవస్థలు పడుతున్నారని వాటిని పరిష్కరించడంలో నేతలు విఫలమయ్యారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిచి వారికి ఎల్లవేళల సేవా చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కనకదుర్గ వారధిపై సీఎం జగన్ బస్సుయాత్ర

**అమరావతి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రెండోవసారి అధికారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలోకి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రవేశించింది. ప్రకాశం బ్యారేజ్‌పై అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. బస్సుయాత్ర జన జాతరను తలపించింది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న యాత్రకు అశేష జనవాహిని బ్రహ్మరథం పడుతోంది. అయితే సందర్భంగా తాడేపల్లి జంక్షన్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సుయాత్రకు ఆయన సతీమణి వైఎస్ భారతి సంఘీభావం తెలిపారు. బస్సుయాత్రలో వస్తున్న మార్గంలో జనంతో పాటు కలిసిపోయారు భారతి. ఈ సందర్భంగా జనంతో పాటు కలిసిపోయిన భారతి, ముఖ్యమంత్రికి అభివాదం చేశారు. దీంతో ప్రతిగా బస్సులో నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభివాదం చేశారు.

# గాంధీజనసంఘంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే





సంగం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

సీయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన ప్రజారంజక పాలనతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, నెల రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పాలనకు ప్రజలే పట్టం కట్టాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం సంగం మండలం గాంధీజనసంఘం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలను ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అనేక విభాగాల్లో రాష్ట్రం టాప్ 10 స్థానాల్లో నిలిచిందని పేర్కొన్నారు. మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వం అందచేసిన నిధుల కంటే మన జగనన్న ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి 10 రెట్లు అభివృద్ధిని అందచేశారన్నారు. గాంధీజనసంఘం వంచాయతీలో రూ.6.26 కోట్లు 1427 మంది లబ్ధిదారులకు డీబీటీ, నాన్ డీబీటీ పథకాల రూపంలో అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.20 లక్షలు అందచేయడం జరిగిందని వివరించారు. గతంలో పర్యటించిన సమయంలో తాగునీటిఆర్ ప్లాంట ఏర్పాటుతో పంచాయతీ నూతన బిల్డింగ్, శ్మకానవాటిక అభివృద్ధి పనులు, మిగిలిన మౌళిక వసతులు కల్పిస్తామని, గత ఐదు సంవత్సరాల్లో అందచేసిన సంక్షేమాన్ని వివరించడంతో పాటు మీ గ్రామాలకు చేయబోయే పనులన్నింటిని ఒక బోర్డు రూపంలో ఏర్పాటు చేసి వాటన్నింటిని పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకాల లబ్దిదారులు ఉన్నారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన సీయం జగనన్ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయంలలో అనేక సంస్కరణలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ సారధి అని, ఆయనకు ఈ ఎన్నికల్లో అండగా నిలిచి గెలిపించుకోవాలని పేర్కొన్నారు. జగనన్న సీయంగా ఉంటేనే సక్రమంగా పథకాలు అమలవుతాయని, ప్రజలందరూ ఆ విషయాన్ని మాత్రం గుర్తుంచుకుని రాన్నున ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని పేర్కొన్నారు.

# తెదేపా నుంచి వైసీపీలో చేరిక

- వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచిస్తున్న నేతలు
- గణేశ్వర పురం పంచాయతీ లో తేదేపా కి గడ్డు పరిస్థితి
- తేదేపా నుండి వైసీపి లోకి 25 కుటుంబాలు చేరిక

ఉదయగిరి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

వరికుంటపాడు మండలం లోని గణేశ్వర పురం పంచాయతీ కి చెందిన తేదేపా నాయకులు బోనముక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, మేడగం కోటిరెడ్డి, విష్ణు వర్దన రెడ్డి, మానం శివ ,మాజీ సర్పంచ్ కుమారుడు కంచుపాటి బెంజిమెన్ లు శనివారం నాడు స్థానిక వైసీపీ నాయకులు బాదం వెంకట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మర్రిపాడు మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి నివాసం లో మేకపాటి రాజన్న సమక్షములో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయన పార్టీ లో చేరిన వారికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు. అలాగే రానున్న రోజుల్లో తగిన ప్రాధన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో స్థానిక వైసీపీ నాయకులు బాదం వెంకటనారాయణ రెడ్డి గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులు అలాగే ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన తానున్నాను అనే భరోసా కల్పిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని అంతేకాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయించి పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. ఇలా అనేక విధాలుగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేరువవుతున్నాయని అందువలన వైసీపీ తీర్థం పుచ్చుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి సీనియర్ నాయకులు, పశుగణాభివృద్ధి జిల్లా డైరెక్టర్ బాదం వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే అందుతున్నాయని అంతేకాకుండా ప్రజా సంక్షేమ నేరుగా ప్రజలు చెంతకు అందే విధంగా చేస్తున్నారని ముఖ్యంగా సచివాలయం రైతు భరోసా కేంద్రం వైయస్సార్ ఆరోగ్య హెల్త్ క్లినిక్ గ్రామాల మౌలిక సదుపాయాల్లో భాగంగా రహదారులు నిర్మాణం తదితర కార్యక్రమాల ద్వారా గ్రామంలో నూతన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమే కాకుండా నాడు నేడు ద్వారా పాఠశాలలో అభివృద్ధి చేయడం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వైద్య సేవలు నేరుగా గ్రామాల్లో అందించిన తదితర కార్యక్రమాలు ముఖ్యమంత్రులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఆయన అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజల స్వచ్ఛందంగా వైసీపీలో చేరుతున్నారని అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. చేరినటువంటి ప్రతి ఒక్కరికి ఎటువంటి సమస్యల్లోనైనా తన వంతు సహాయ సహకారాలు అందించే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అంతేకాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామంలోని సమస్యలు ప్రజలకు వచ్చినటువంటి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అద్యక్షులు మందలపు తిరుపతి నాయుడు, సిద్దయ్య, స్థానిక సర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య, బొమ్మ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తనయుడు గెలుపు కోసం తల్లి ఇంటింటి ప్రచారం





- ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను ఆశీర్వదించండి..!
- వెలగపాడు పంచాయతీ కమ్మవారిపాలెంలో ఇంటింటి ప్రచారం
- సైకిల్ గుర్తుకు ఓటు వేసి, తెలుగుదేశాన్ని గెలిపించాలని అభ్యర్థన..!
- ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న పల్లె జనం

ఉదయగిరి/కలిగిరి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం తల్లి కాకర్ల మస్తానమ్మ కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీ కమ్మవారిపాలెం గ్రామంలో శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలకు కాకర్ల సురేష్ తల్లి తన తనయుడిని గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు 1500 రూపాయలు నెలకు అందించడం జరుగుతుంది అని తెలిపారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ను అందిస్తారని అలాగే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు అన్నదాత కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు .బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, 50 సంవత్సరాలకే పెన్షన్ అందించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏప్రిల్ మే జూన్ మాసాలకు సంబంధించిన వెయ్యి రూపాయలు అదనపు పెన్షన్ కలిపి 7000 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఇవే కాకుండా ఇంకా మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుందని అందుకోసం తమ తనయుడు కాకర్ల సురేష్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని మంచి ఆశయంతో వచ్చారని అందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని తెలిపారు. అలాగే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాలో 150 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రాజకీయాల లోకి రాక ముందు నుండి సేవ చేస్తున్నారని ఆయన నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఇద్దరి గుర్తులు సైకిల్ అని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆ గ్రామ ప్రజలు తనయుడు కోసం చేస్తున్న ప్రచారానికి మద్దతు తెలుపుతూ వారి వెంట నడిచారు. ఏ ఇంటికి వెళ్ళినా అపూర్వ స్వాగతం పలికారు. తమ ఓటు సైకిల్ కే నని ఆనందంగా తెలియజేశారు. ఎర్రటి ఎండలో చేస్తున్న ప్రచారాన్ని చూసిన అవ్వ తాతలు అక్క చెల్లెమ్మలు అన్నదమ్ములు, ఎందుకమ్మా ఇంత కష్టం మీరు తిరగాల్సిన అవసరం లేదు, మేము తెలుగుదేశాన్ని ఆదరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కర్నాటి ప్రభాకర్, తెలుగు యువత మహిళ అధ్యక్షురాలు వైసుజాత , సీనియర్ నాయకులు గన్నపునేని శ్రీనివాసులు నాయుడు, కర్నాటి శ్రీనివాసులు నాయుడు, కొండప నాయుడు ,తెలుగు యువత మేదరమెట్ల రామారావు,తెలుగు యువత నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఆత్మీయ సమావేశానికి అపూర్వ స్వాగతం..!

- గొట్టి గుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి ఆధ్వర్యంలో 60 కుటుంబాలు టిడిపిలో చేరిక..!
- తెలుగుదేశం గెలుపుకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం..!
- మెట్ట ప్రాంత అభివృద్ధి కాకర్లతోనే సాధ్యం వలసవాసులు..!

హైదరాబాద్, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :

హైదరాబాద్ మహానగరంలో బి.యన్ రెడ్డి నగర్ లో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వలసవాసులు అపూర్వ స్వాగతం పలికారు. అశేష జనవాహిని మధ్య యువత ఆడపడుచులు బి.యన్.రెడ్డి నగర్ వనస్థలిపురం ఎల్బీనగర్ దిల్ సుఖ్ నగర్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి మన ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు అందరూ ఈ సమావేశానికి హాజరై కాకర్ల సురేష్ కి మేమున్నాము మీకు అని ధైర్యాన్ని నింపి మా అందరి ఓటు సైకిల్ గుర్తు మీద మా పవిత్రమైన ఓటు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటాము అని ఘంటాపదంగా తెలిపారు. సభా ప్రాంగణం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం జిందాబాద్ అంటూ చప్పట్లతో మారుమోగిపోయింది . ముందుగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించుకున్నారు. ఆదరించండి అండగా ఉంటాను నేనేంటో నిరూపించుకుంటానని కాకర్ల తెలిపారు. సమయం దగ్గర పడుతున్న తరుణంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన వలస వాసులందరూ తమ గ్రామాలకు చేరుకొని తెలుగుదేశం గెలుపుకు కృషి చేయాలి అన్నారు.

**గొట్టిగుండాలపాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి ఆధ్వర్యంలో 60 కుటుంబాలు టిడిపిలో చేరిక**

కొండాపురం మండలం గొట్టి గుండాలపాలెం గ్రామ సర్పంచ్ కోవి మాల్యాద్రి తోపాటు 60 కుటుంబాలు వైసీపీ ను వదిలి టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వింజమూరు మండలం రావిపాడు మాజీ సర్పంచ్ మోత్కూరు హనుమంతరావు కొండపల్లి సురేష్ దంతులూరి శ్రీనివాసులు పవన్ కుమార్ మోత్కూరు రామాంజనేయులు మోత్కూరు హరీష్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

**తెలుగుదేశం పార్టీలో చేరిన వారు..**

గొట్టిగుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి కోవి కొండల్ రావు కోవి లక్ష్మి కోవి మహేష్ కోవి లావణ్య కోవి మహేశ్వరి వింజం చెన్నయ్య వింజం పద్మ ,వింజం మురళి ఓరుగంటి దొరస్వామి నాయుడు ఓరుగంటి స్రవంతి ఓరుగంటి బాబు రావ్ ఓరుగంటి లలిత చల్లా శ్రీనివాసులు చల్లా మస్తానమ్మ చల్లా





వికెలేష్ నాయుడుమలాది రాములు మలాది తులసమ్మ వింజం రాములువింజం శ్రీదేవి వింజం రామ కృష్ణ మలాది శ్రీనివాసులు మలాది లావణ్య బండారు మాల్యాద్రి బండారు చెన్నమ్మ వింజం కొండపనాయుడు వింజం జ్ఞానంబికా వింజం బాల కృష్ణవింజం వెంకట గాంధీ వింజం భ్రహ్మ నాయుడువింజం భవాని వింజం భ్రహ్మ నాయుడు వింజం మహేశ్వరి మలాది మాలకొండ రాయుడు మలాది భాగ్యమ్మ మలాది వెంకటేశ్వర్ రావ్ మలాది సరస్వతి మలాది రమేష్ మలాది కేశవమలాది వెంకటరత్నం మలాది లక్ష్మి మలాది రవి మలాది స్వర్ణ కోవి శుభరాయుడు కోవి కొండపనాయుడు కోవి వెంకటరత్నం కోవి దివ్య కోవి వెంకటేశ్వర్లు కోవి శుభరాత్నమ్మ కోవి హరికృష్ణ కోవి రాములు కోవి రమాదేవి కోవి గోపి కృష్ణ చల్లాసుబ్బారావు చల్లా అనసూయ చల్లా రత్నం చల్లా శిరీష తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో కొండాపురం మండల కన్వీనర్ మారెళ్ళపల్లి ఓంకార్ వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కొండాపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు మారెళ్ళపల్లి రామయ్య తదితర మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జన సైనికులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రచారంలో జోస్ పెంచిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి సూర్యప్రకాష్





- టిడిపి నుంచి వైఎస్సార్ సీపీలోకి జోరుగా వలసలు!
- శీల, మంజేరు, పల్లిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి సమక్షంలో చేరికలు
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి సూర్యప్రకాష్‌కు ఘన స్వాగతం
- బారీగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

**కాజులూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రోజురోజుకు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ప్రచారంలో భాగంగా జోస్ పెంచడంతో అదే జోస్ తో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి బారీగా వలసలు ప్రారంభమైయ్యాయి. ఈమేరకు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లో సూర్యప్రకాష్ కాజులూరు మండలం శీల ,మంజేరు, పల్లిపాలెం గ్రామాల్లోఆపార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతుగా ఫ్యాను గుర్తు పై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. దీంతో ఆయాగ్రామాల్లో అభ్యర్థి సూర్యప్రకాష్ కు ప్రజలు పూలమాలలు వేసి హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు.

**పల్లిపాలెం,శీల ,మంజేరు గ్రామాల్లో అభ్యర్థి సూర్యప్రకాష్ సమక్షంలో వైసీపీలో చేరికలు..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ సమక్షంలో శనివారం శీల ,పల్లిపాలెం, మంజేరు గ్రామాల్లో పలువురు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు . వీరికి ఆయాగ్రామాల్లో అభ్యర్థి సూర్యప్రకాష్ మెడలో పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్న పాలన కోసం మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ,నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు మళ్ళీ యాదావిదిగా అందించాలంటే జగనన్న ప్రభుత్వం మళ్ళీరావాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా మంజేరు గ్రామంలో వైఎస్సార్ సీపి పార్టీలో చేరిన వారిలో టిడిపి నేత ,మంజేరు మాజీ సోసైటి అధ్యక్షులు గండి గోపాలం ,గండి కనకనాయుడు ,గండి మంగాదేవి లతోపాటు వారి అనుచరులు పలువురు జనసేన, టిడిపి నుండి వైఎస్సార్ సీపీలో చేరారు. అలాగే పల్లిపాలెం శివారు నడింపాలెంకు చెందిన కాకి ప్రసాద్ టీడీపీని వీడి ఆయన అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈకార్యక్రమంలో మంజేరు సర్పంచ్ అప్పారావు,జెడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, ఎంపిపి మాతా భారతీ మురళీ ,గొల్లపాలెం ,దుగ్గుదుర్రు సొసైటీల అధ్యక్షులు డాక్టర్ సత్తి శ్రీ రామారెడ్డి ,రేమెళ్ళ చిట్టియ్యదొర ,వైఎస్సార్ సీపీ నాయకులు వంగా శ్రీనివాస్, (రంగా) యాళ్ళసత్తిబాబు,తాడి గనిరెడ్డి ,నల్లమిల్లి ఈశ్వర రెడ్డి గండి వెకటేశ్వరరావు ,మోకన శ్రీను,ఒంటితాడి సర్పంచ్ బ్రహ్మాజీ,మాతా నూకారావు ,పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు బారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి సుభాష్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక!





- రామచంద్రపురంలో కూటమి అభ్యర్థి సుభాష్ సుడిగాలి పర్యటన
- శివల, తాటిపల్లి, చోడవరం, గుడిగళ్ళ గ్రామాల్లో పలువురు టీడీపీలోకి వలసలు
- అభ్యర్థి సుభాష్‌కి హారతులిచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు
- బారీగా తరలివచ్చిన ఉమ్మడి పార్టీల శ్రేణులు

**రామచంద్రపురం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ సమక్షంలో పలు గ్రామాల్లో ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈమేరకు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేసారు. దీంతో ఆయనకు ఆయాగ్రామాల్లో మహిళలు, ఆయాపార్టీల శ్రేణులు బారీగా తరలివచ్చి పూలమాలలు వేసి హారతులిచ్చి నుదుట కుంకుమ దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రచారంలో సుభాష్ రామచంద్రపురం మండలం చోడవరం,కె గంగవరం మండలం గుడిగల్ల బాగ,శివల గ్రామం శివారు శివల పాడు, రామచంద్రపురం మండలం తాడిపల్లి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ఆయాగ్రామాల్లో ఇంటిఇంటికి ఆయాపార్టీల శ్రేణులతో తరలివెళ్ళి ఓటర్లను రానున్న ఎన్నికల్లో తనకు మద్దతుగా సైకిల్ గుర్తు పై ఓటు వేసి బారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు .దీంతో ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో పలువురు అభ్యర్థి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు వీరందరికీ సుభాష్ పార్టీ కండువాలు మెడలో వేసి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. శివల గ్రామ ఉపసర్పచ్ వైఎస్సార్ సీపీ కి రాజీనామా చేసి ఆయన అనుచరులుతో అసెంబ్లీ అభ్యర్థి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

పోలవరం నియోజకవర్గంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి నకిలీ ఓట్ల వివరాలతో కూడిన ఫిర్యాదు లేఖను ఆయన అందించారు. అలాగే టీ. నర్సాపురం మండలం శ్రీరామవరం గ్రామంలోని పోలింగ్ కేంద్రం 90వ నంబర్ పోలింగ్ బూత్ పరిధిలో గుర్తించిన నకిలీ ఓట్లపై ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను జనసేనా ఉమ్మడి అభ్యర్థి చర్రి బాలరాజు కోరారు. అలాగే నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని నకిలీ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలని అన్నారు.



## కాజులూరులో ఎంపి సుభాష్ చంద్రబోస్ ఇంటింటికి ప్రచారం!



**కాజులూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మండలకేంద్రమైన కాజులూరు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపి శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుసుకుని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈమేరకు శనివారం ఆయన మండల పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులతో కలిసి గ్రామంలో గడపగడపకూ తిరిగుతూ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ కి ఫ్యాను గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు . ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో జగనన్న పాలన కోసం మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు మళ్ళీ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బావు, గ్రామ ఉపసర్పచ్ దండగి తిన్నారావు ,యాళ్ళసత్తిబాబు, పోతురాజు బాబూరావు, దుగ్గుదుర్రు సొసైటీ అధ్యక్షులు రేమెళ్ళ చిట్టియ్య దొర,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు,ఆపార్టీ శ్రేణులు తదితరుల పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకులు వైసీపీలో ఉండలేరు

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

నిస్వార్థంగా ప్రజాసేవ చేద్దామని రాజకీయాల్లోకి వచ్చిన ఎవరైనా జగన్ కుట్రల పార్టీలో ఉండలేరని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద తాడేపల్లిగూడెం వైయస్సార్ పార్టీ 6 వార్డ్ ఇంచార్జ్ ముద్దుల నాగ వెంకట ప్రసాద్‌ను బొలిశెట్టి పార్టీ కండువా వేసి జనసేన లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేసిన ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే పట్టించుకోలేదని తాడేపల్లిగూడెం పట్టణాన్ని ఏ అభివృద్ధి కార్యక్రమం చేయలేదని పవన్ కళ్యాణ్ నిస్వార్ధ ప్రజాసేవకు, ఆయన విధానాలకు ఆకర్షితులై జనసేన లోకి రావడం అభినందించాల్సిన విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్, అతని వెంట నడిచే నాయకులు అంతా కుటిల రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు కుదేలైపోయాయని ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటున్నారని పేర్కొన్నారు. కానీ తాను ఇచ్చేవి మాత్రం చెప్పుకుంటూ దోచేవి లాక్కునేవి చెప్పడం లేదన్నారు. ప్రజలు వాటిని గుర్తించి వైసీపీని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 6 వార్డ్ ఇంచార్జ్ మద్దుల నాగ వెంకట ప్రసాద్ తోపాటు గొర్ల దుర్గారావు, వేగిరాజు రామచంద్ర రాజు, ఆది కొండలరావు, నారిన ఏడుకొండలు, సోమశేఖర వర్మ, తదితరులు పార్టీలో చేరారు.

## చేతివృత్తుల వారికి అండగా ఉంటా

- టైలరింగ్ వృత్తి దారులకు బొలిశెట్టి భరోసా



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

ప్రస్తుతం రెడీమేడ్ వ్యాపారాలు రాజ్యమేలుతున్న తరుణంలో చేతివృత్తుల వారికి ఆదరణ కరువైందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం లోని బొలిశెట్టి నివాసం వద్ద శనివారం టైలరింగ్ యూనియన్ సభ్యులు బొలిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి బోలి చెట్టుకి పసుపు గుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టైలరింగ్ వృత్తిదారులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ అసోసియేషన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# కాపులను నట్టేట ముంచింది ముద్రగడ



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం కాపు నాయకులు తన స్వార్ధ రాజకీయాల కోసం కాపులను ఉద్యమాల పేరుతో ఉసిగొల్పి నట్టేట ముంచిన ముద్రగడ కాపు నేత పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తాడేపల్లిగూడెం కాపు నాయకులు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాపు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు ఉద్యమం పేరుతో కాపులకు ఏదో చేస్తారని నమ్మకంతో కాపులంతా ముద్రగడ వైపు వెళ్తే వారికి మిగిలింది కేసులు తప్ప ఏమీ లేవన్నారు. కాపులపై భరోసా ఉంటే భేషరతుగా పవన్ కళ్యాణ్ కు సపోర్ట్ చేయాల్సింది పోయి జగన్ దేశ ముష్టి కోసం పాగులాడారని ఆరోపించారు. కాపులలో పెద్ద అని చెప్పుకోవడం తప్ప కాపులకు ముద్రగడ చేసిందేమీ లేదన్నారు. మంత్రి పదవి తీసుకున్న కొట్టు సత్యనారాయణ కాపులకు ఏం చేశారని ప్రశ్నించారు. కాపులు ఏమైనా నిర్మాణాలు చేపడితే వారి వారిని వేధించడం తప్ప కొట్టు సత్యనారాయణ ఏం చేశారు అన్నారు. కాపు యువకులను రౌడీ లుగా చిత్రీకరించి కేసులు పెట్టించారని గుర్తు చేశారు. కాపులంతా నిస్వార్ధ రాజకీయాల వైపు నిలుస్తారని ప్రజల కోసం పరితపించే పవన్ కళ్యాణ్ వెంటే ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు అడబాల నారాయణమూర్తి, గుండమోగల సురేష్, రామిశెట్టి సురేష్, యడ్లపల్లి శ్రీరామ్, అంబటి కృష్ణ, గట్టు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ కాత్యాయనీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విజయభేరి





**ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

జంగారెడ్డిగూడెం మండల కేంద్రంలో 2023-2024 విద్య సంవత్సరంలో స్థాపించబడిన శ్రీ కాత్యాయనీ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యలో అగ్రగామిగా నిలిచిందని తెలియజేయుటకు మేము గర్విస్తున్నాము 2023 - 2024 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 88% ఉత్తీర్ణత సాధించింది. ఇందులో భాగంగా డైరియింగ్ కోర్సులో మండల స్థాయిలో 2వ స్థానంగా అత్యాధిక మార్కులతో ఎం. లక్ష్మీ ప్రసన (466/500) నిలిచింది. అలాగే కె. వెంకట నరేంద్ర, ఎం.వెంకట్, మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ కోర్సులో పి. హారిక, ఎల్.శ్రీనివాస రావు, కె. అచ్యుత్ కుమార్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (ఫిమేల్) కోర్సులో ఎం.సుభాన్ బీ, ఎస్.దీపిక, పి.గంగా భవాని, క్రాప్ ప్రొడక్షన్ %ఒ% మేనేజ్మెంట్ కోర్సులో బి.ఉషారాణి, ఎం.భువనేశ్వరి, వి.కావ్య అత్యధిక మార్కులు సాధించినారు. కళాశాల ప్రారంభ సంవత్సరంలోనే 400 మార్కులు పైగా సాధించిన విద్యార్ధులు 50% పైగా ఉన్నారు. ఈ విజయంలో భాగస్తులైన విద్యార్థినీ, విద్యార్ధులకు, తల్లి దండ్రులకు, అధ్యాపక సిబ్బందికి కళాశాల కరస్పాండెంట్ సింహాద్రి. రామ్ పవన్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్రహం లూథర్, రాజారావు, వైస్ ప్రిన్సిపల్ సొంగా ప్రవీణ్ కుమార్, ఏఓ కొల్లా అరుణ, అధ్యాపకులు బేబీ రాణి, మేఘన, సురేఖ, కడకట్ల దుర్గారావు, పోనుకుమాటి రత్నం రాజు, గగన విద్యార్థిని విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో పర్యటించనున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు

- భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు

**వేలేరుపాడు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

పోలవరం నియోజకవర్గంలోని వేలేరుపాడు మండలంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు ఆదివారం సోమవారం వేలేరుపాడు మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ తెలిపారు.చిర్రి బాలరాజు ఎన్నికల ప్రచారంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆదినారాయణ పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచారంలో ఏజెన్సీ టైగర్ కరటం రాంబాబు మరియు జనసేన ప్రధాన కార్యదర్శిలు కరటం సాయి,గడ్డమానుగు రవికుమార్ మరియు టిడిపి బిజెపి నాయకులు రోడ్ షో లో పాల్గొంటారని తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఆదినారాయణ కోరారు.

## కాపు సోదరులు కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలి

- రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం : ఆకుపాటి వెంకటేష్







**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న ఎన్నికల శంకరావంలో భాగంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కాపు ,బలిజల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నేతృత్వంలో ఈ దపా 8 వ సారి నారా చంద్రబాబు నాయుడు ని లక్ష ఓట్ల మోజారిటీ తో ఎమ్మెల్యే గా గెలిపించాలని 4 వ సారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర ప్రజల భవిషత్ ను కాపాడు కోవాలని రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం రావాలని తెలగ బలిజ కాపు ఒంటరి కులాల ప్రజలు నాయకులు ఎన్డీయే కూటమికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ కాపు జెఏసి నాయకులు సిద్ధి నూకరాజు ,రామమూర్తి, కె.చిన్న బాబు, ఆకుపాటి వెంకటేష్ కుప్పం నియోజకవర్గ కాపు నాయకులు ఎమ్.ప్రభాకర్, పెద్దలు గోపి టీడీపీ బీజేపీ జనసేన కూటమి కాపు నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచలం కాలినడకన వెళుతున్న భక్తులకు బిస్కెట్స్ మరియు మంచినీళ్లు ఏర్పాటు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**



17న జరగబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం నుండి భద్రాచలం వరకు గోటితో వలచిన తలంబ్రాలతో భక్తుల పాదయాత్రగా భద్రాచలానికి బయలు దేరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగలకుండా కాల్ నడకన వెళ్లే భక్తులందరికీ తాటీయకులగూడెం బజరంగీ దళ్ అలాగే యూత్ ఆధ్వర్యంలో భక్తులు సాధతీరెందుకు మంచినీరు అలాగే బిస్కెట్స్ అందించారు.

## కుప్పంలో చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలి

- కాపు సోదరులు కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలి
- వాసిరెడ్డి ఏసుదాసు






**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న ఎన్నికల శంకరావంలో భాగంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కాపు ,బలిజల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,రాష్ట్ర కాపు జెఏసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నేతృత్వంలో ఈ దపా 8 వ సారి నారా చంద్రబాబు నాయుడు ని లక్ష ఓట్ల మోజారిటీ తో ఎమ్మెల్యే గా గెలిపించాలని 4 వ సారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర ప్రజల భవిషత్ ను కాపాడు కోవాలని రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం రావాలని తెలగ బలిజ కాపు ఒంటరి కులాల ప్రజలు నాయకులు ఎన్డీయే కూటమికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ కాపు జెఏసి నాయకులు సిద్ధి నూకరాజు ,రామమూర్తి , కె.చిన్న బాబు , ఆకుపాటి వెంకటేష్ కుప్పం నియోజకవర్గ కాపు నాయకులు ఎమ్.ప్రభాకర్ , పెద్దలు గోపి టీడీపీ బీజేపీ జనసేన కూటమి కాపు నాయకులు పాల్గొన్నారు.

## తిరగలదిన్నెలో వైసిపి ఖాళీ : ఆవుల రవణమ్మ





**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

కనిగిరి తెలుగుదేశం లో వలసల జోరు కొనసాగుతూ ఉన్నది. శనివారం తిరగల దిన్నె బూత్ ఇంచార్జ్ ఆవుల రవణమ్మ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ వంటేరు నాగేశ్వరరావు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి 33 కుటుంబాలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం స్వీకరించారు.ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలైన ఆంధ్ర రాష్ట్రాన్ని తిరిగి సజావుగా నడవాలన్నా, యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కలగాలన్న అనుభవజ్ఞుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించబోతున్నారని అన్నారు. ఆవుల రమణమ్మ మాట్లాడుతూ తిరగలిదిన్నే లో సైకిల్ జోరు కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, గంగరాజు యాదవ్, మద్దిశెట్టి రమాదేవి, నూర్జహాన్ పలువురు గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందల బైకులు, కార్లపై ప్రెస్, పోలీస్, డిఫెన్స్, రెవిన్యూ స్టిక్కర్లు ప్రత్యక్షం

- ఎన్నికల సమయంలో అలసత్వం వహించి తనిఖీ చేయకపోతే అక్రమాలు జరిగే అవకాశం.

**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

పామూరు మండల పరిధిలో కొన్ని వందల వాహనాల (బైకులు,కార్లు)పై ప్రెస్, పోలీసు, డిఫెన్స్, రెవెన్యూ అని స్టిక్కర్లు కనిపిస్తుంటాయి. వీటిలో వాస్తవమైనవి (ఒరిజినల్) ఉన్నవి, అవాస్తవము (నకిలీ) అయినవి కూడా ఉన్నవి. ఈ స్టిక్కర్స్ అంటించుకున్న వాహనాలు ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా ప్రయాణాలు కొనసాగిస్తున్నవి. ఈ స్టిక్కర్స్ తో ప్రయాణిస్తున్న వాహనాలను కొందరు అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తూ ఉండడం సహజం. అంతవరకు బాగానే ఉన్నా ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఈ స్టిక్కర్స్ అంటించుకున్న వాహనాల్లో ఏమైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే (డబ్బు రవాణా, మద్యం రవాణా) అధికారులు అలసత్వం వహించి వాహనాలను తనిఖీ చేయకపోతే జరగరాని పొరపాట్లు జరుగుతాయి అనుటలో ఎటువంటి సందేహం లేదు. తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు ఆయా స్టిక్కర్లు అంటించుకున్న వాహనాలను కూడా తనిఖీ చేస్తే చాలా నిజాలు బయటపడతాయి. ముఖ్యంగా ప్రెస్ స్టిక్కర్లు విపరీతంగా మార్కెట్లో చలామణిలో ఉన్నవి. ఒక్క ప్రెస్ ఐడీకి ఒక సంవత్సరం మాత్రమే గుర్తింపు ఉంటుంది. తదుపరి రెన్యువల్ చేస్తేనే వారు ఆయా సంస్థల్లో పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. కానీ కొందరు ఏకంగా ఎప్పుడో నాలుగు సంవత్సరాల కిందట ఉన్న ఐడీ ని (చెల్లుబాటు కానీ) కూడా జేబులో ఉంచుకొని అధికారులను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్టిక్కర్ల ఉన్న వాహనాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.




## సైకిల్ జోరు వైసిపి బేజారు



**ఒంగోలు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

జరుగుమల్లి : అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మండలంలోని దావగూడూరు గ్రామంలో వైసీపీకి చెందిన 20 కుటుంబాల వారు సత్య సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ ముసుగులో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రం తిరిగి గాడిలోకి రావాలన్నా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్నా చంద్రన్న ముఖ్యమంత్రిగా రావాల్సిందేనని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అందరికీ సమాన గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, నాయకులు పోటు పెదబాబు తోపాటు పలువురు హాజరయ్యారు.

## హైదరాబాదులో మంత్రి ఆదిమూలపు సమావేశం



**ఒంగోలు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

కొండేపి నియోజకవర్గానికి సంబంధించి హైదరాబాదులో వివిధ రకాల పనుల్లో ఉన్న వారందరితో శుక్రవారం రాత్రి రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమావేశమయ్యారు. మేలో జరిగే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కొండేపి నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు మీరు నివాసాలు ఉంటున్న కొండేపి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి రావటం జరిగిందని సూచించారు. ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా తాను ఆదిమూలపు సురేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొండేపిలో పోటీ చేస్తున్నామని అందరూ సహకరించాలని కోరారు.

## రాజకీయాలకు గుడ్ బై చెప్పిన కిషోర్ చంద్రదేవ్

- అదేబాటలో శత్రుచర్ల విజయరామరాజు

**అమరావతి, ఏప్రిల్13(శ్రీచక్ర):**

విజయనగరం జిల్లా నుండి మరో ఇద్దరు రాజకీయ ఉద్దండులు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా కీలక పదవులు నిర్వహించిన అశోక్ గజపతి రాజు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పగా అదే విజయనగరం జిల్లా నుంచి మరో ఇద్దరు కీలక సీనియర్ నేతలు కూడా రాజకీయాలకు దూరం కావడం హాట్ టాపిగ్గా మారింది. నాలుగు దశబ్దాలకుపైగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నేతలు ఇప్పుడు రాజకీయాలకు దూరమయ్యారు. రాజకీయాల్లో తమకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆ ఇద్దరు ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పటం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్?గా మారింది. వారిలో ప్రధానంగా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ ఒకరు. 1977 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో ఎంపిగా పోటీచేసి పార్లమెంట్?లో అడుగుపెట్టిన కిషోర్ చంద్రదేవ్ నాటి నుండి నేటి వరకు రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా వ్యవహరించారు. ఇప్పటివరకు ఐదు సార్లు లోక్ సభకు, ఒకసారి రాజ్యసభకు ఎన్నికైన కిషోర్ చంద్రదేవ్ కేంద్ర పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖతో పాటు అనేక కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలకు మంత్రిగా పనిచేశారు. అంతేకాకుండా జాతీయ పార్టీ అయిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ సభ్యులుగా, వార్ రూమ్ సభ్యులుగా కీలకంగా వ్యవహరించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కిషోర్ చంద్రదేవ్ అరకు పార్లమెంట్ నియోజకవర్గం నుండి 2009 వరకు వరుసగా గెలుస్తూ వచ్చారు. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నుండి టిడిపిలో జాయిన్ అయ్యి 2019లో అరకు పార్లమెంట్ నుండి టిడిపి తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయితే నిన్న మొన్నటి వరకు టిడిపిలో కొనసాగిన కిషోర్ చంద్ర దేవ్ ఇటీవల టిడిపి ఎన్డీఏలో చేరడంతో టిడిపి నిర్ణయాన్ని విభేదిస్తూ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సుమారు డెబ్బై ఏళ్ల పైబడిన కిషోర్ చంద్రదేవ్ ప్రస్తుతం జరుగునున్న ఎన్నికల్లో కూడా అరకు పార్లమెంట్ నుండి ఎంపీ అభ్యర్థిగా ఏదో ఒక పార్టీ నుండి బరిలో దిగుతారని అంతా అనుకున్నారు. కానీ కిషోర్ చంద్రదేవ్ ఎన్నికల బరిలో లేకపోవడంతో జిల్లాలో పెద్ద చర్చే నడిచింది. అయితే కిషోర్ చంద్రదేవ్ అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెప్పారని అంటున్నారు ఆయన అనుచరులు. ఇక జిల్లాకు చెందిన మరో కీలక నేత శత్రుచర్ల విజయరామరాజు. 1978 నుండి రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్న శత్రుచర్ల ఇప్పటివరకు ఆరు సార్లు ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎంపీగా, ఒక సారి ఎమ్మెల్సీగా పనిచేశారు. రాష్ట్ర అటవీ శాఖ, రవాణా శాఖతో పాటు పలు కీలక శాఖలకు మంత్రిగా పనిచేశారు. తరువాత 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నుండి టిడిపిలోకి జాయిన్ అయిన శత్రుచర్ల 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.. ఆ తరువాత 2017లో జరిగిన స్థానిక సంస్థల నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈయన రాష్ట్ర రాజకీయాల్లో పలు క్లిష్ట పరిస్థితుల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే ప్రస్తుతం ఈయన అనారోగ్య కారణాలతో ఎన్నికలకు దూరం అవ్వడంతో పాటు ప్రత్యక్ష రాజకీయాలకు సైతం గుడ్ బై చెప్పారు. దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్న ఈ ఇద్దరు నేతలు ఇప్పుడు రాజకీయాల నుండి నిష్క్రమించడంతో వీరి అభిమానులు, అనుచరులు ఆవేదన చెందుతున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కీలకంగా ఉన్న వీరిద్దరిపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మరక కూడా లేకపోవడం విశేషం.

## ఎన్నికల ముంగిట జనసేనకు భారీ షాక్..

**అమరావతి, ఏప్రిల్13(శ్రీచక్ర):**

సరిగ్గా ఇంకా నెల రోజుల్లో 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. కేవలం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న లోక్ సభ ఎన్నికలు కూడా అదే రోజు జరగబోతున్నాయి. విడతల వారీగా జరగబోతున్న ఈ ఎన్నికలకు సంబంధించి ఇప్పుడే దాదాపు అన్ని రాష్ట్రాల లో అధికార ప్రతిపక్షాలు హెూరాహెూరీ పోరాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే అధికార వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుంటే ప్రతిపక్ష టిడిపి పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపితో కలిసి కూటమిగా ఏర్పడింది. అయితే సరిగ్గా ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అధికార యూట్యూబ్ ఛానల్ ని హ్యాకర్లు హ్యాక్ చేశారు. జనసేన అధికార యూట్యూబ్ ఛానల్ కి 1.4 మిలియన్ సబ్స్క్రైబర్లు ఉండేవారు. అలాంటి ఛానల్ ని హ్యాక్ చేసిన హ్యాకర్లు దాని పేరును మైక్రోస్ట్రాటజీగా మార్చేశారు. అంతేకాదు యూట్యూబ్ బ్యాన్ చేసిన బిట్ కాయిన్ గురించి కొన్ని లైవ్ వీడియోలు కూడా ప్రారంభించారు. ఈ విషయం యూట్యూబ్ దృష్టికి వస్తే చానల్ ని పూర్తిగా బ్యాన్ చేసే అవకాశం ఉంది. అయితే ఈలోపు జనసేన టెక్నికల్ టీం కనుక యూట్యూబ్ సంస్థ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తే ఛానల్ ని మళ్ళీ పునరుద్ధరించే అవకాశం కనిపిస్తోంది.

## ఆకుపాటిని ఘనంగా సన్మానించిన బిజెపి, కాపు నాయకులు



**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం లో భాగంగా పుంగనూరులో కాపు బలిజ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు కాపు సోదరులు అండగా నిలవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ను బిజెపి కన్వీనర్, కాపు బలిజ నాయకులు గన్న మదన్మోహన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బలిజ కాపు నాయకులు పాల్గొన్నారు.

## పువ్వాడి రాంబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన దద్దాల



**పామూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

పామూరు మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు జన్మదినోత్సవ వేడుకలు స్థానిక వైసీపీ కార్యాలయం నందు కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, వైసిపి కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ సేవ గుణానికి, వైసిపి అభివృద్ధికి పువ్వాడి రాంబాబు, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాతలు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముందుగా కేక్ కట్ చేసి, రాంబాబుకు స్థానిక వైసీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కనిగిరి నుంచి దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తనకు ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మంచి కంటి మధుసూదన్ రావు, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కళాజాత ప్రోగ్రాం




**ఒంగోలు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా స్వీప్ టీం ఆధ్వర్యంలో నేడు సోమవారం 13.4.24 వ తేదీన అద్దంకి బస్సు స్టాండ్ సెంటర్, ఒంగోలు నందు అసిస్ట్ మేల్కొలుపు కల్చరల్ వింగు, ద్వారా కళాజాత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా అర్బన్ ఓటర్లకు 100% వోటింగ్ పార్టిసిపేషన్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాకారుల నృత్యాలు, పాటలు, నాటిక ప్రదర్శనల ద్వారా ఓటు హక్కు, విలువ తెలియ చేస్తూ సందేశాత్మక కార్యక్రమాలు అందరినీ ఆలోచింప చేసాయి. లో వోటింగ్ టర్న్ అవుట్ ఉన్న ప్రాంతాలలో వోటింగ్ శాతం పెంచడానికి అర్బన్ అప్పతి ఆధిగమించేందుకు ఈ తరహా కళాజాత కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించ బడుతాయని స్వీప్ నోడల్ అధికారి డాక్టర్ బి. రవి తెలియజేసారు.

## వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం వసతి






**గూడూరు రూరల్, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ అధ్యక్షతన ప్రతి నెల రెండవ శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు శ్రీ వెంకయ్య స్వామి పీఠం గాలి పాలెం, మెడనూరు సురేష్ రెడ్డి, శ్రీమతి శాంతి సహాయ సహకారాలతో భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతినెల రెండవ శనివారం రోజు క్రమం తప్పకుండా ఈ ఆశ్రమంలో వృద్ధులకు భోజన వసతి కల్పించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఐటిఐ ప్రభాకర్ కేఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై వినూత్న కార్యక్రమం

**హైదరాబాద్, ఏప్రిల్ 13(శ్రీచక్ర):**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ.. ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ చేపడుతోంది. అయితే యాదాద్రి జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యార్థులను కూడా భాగస్వాములను చేసింది. రాజపేట పాఠశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షిస్తూ వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల పర్వం దేశానికి గర్వం. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు.. అని కరపత్రాలను ముద్రించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి.. తమ తల్లిదండ్రులతో చదివించి బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన సంకల్ప కరపత్రాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సంకల్ప పత్రాలను ఇంటికి తీసుకువెళ్లి తల్లిదండ్రులతో చదివించాలని టీచర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. సంకల్ప కరపత్రాల్లో ముద్రించారు. పోలింగ్ రోజున మరోసారి గుర్తు చేస్తామని విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సంకల్ప పత్రాల్లో ముద్రించారు. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్తంభం లాంటిదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు వినియోగంపైనా, ప్రాధాన్యతపైనా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రులను చైతన్య పరిచే దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం పట్ల అధికారులను అభినందిస్తున్నారు.

## రాహుల్ గిఫ్ట్‌కు ఉద్వేగానికి లోనైన సీఎం స్టాలిన్

**కోయంబత్తూరు, ఏప్రిల్ 13(శ్రీచక్ర):**

ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరఫున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా.. మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రాహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో.. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడి స్పెషల్ స్వీట్‌ను టేస్ట్ చేసిన రాహుల్.. షాపు ఓనర్, అక్కడి వర్కర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై వారితో ఫోటోలు దిగారు. ఈ క్రమంలో రాహుల్ అక్కడ స్పెషల్‌గా లభించే ఒక కిలో మైసూర్‌పాక్ కొనుగోలు చేశారు. అయితే, కొనుగోలు చేసిన స్వీట్స్ ప్యాకెట్ ఎవరి కోసం అని అడగ్గా.. మై బ్రదర్ స్టాలిన్ కోసం అని రాహుల్ చెప్పారు . అనంతరం, కూటమి తలపెట్టిన పబ్లిక్ మీటింగ్ వద్దకు వెళ్లిన రాహుల్.. ఆ మైసూర్‌పాక్ స్వీట్ ?బాక్స్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందించారు.

# ఆర్య వైశ్యులను చిన్న చిన్న చూపు చూసిన ఎమ్మెల్యే





- టవర్ క్లాక్ నిర్మాణానికి దాతలు నుండి విరాళాల సేకరణ
- టవర్ క్లాక్ కు కుటుంబ సభ్యుల పేర్లు ఆక్షేపణీయం
- జీఎస్ రాయులు దాతృత్వాన్ని కించ పరిచారు ....
- అర్య వైశ్య నాయకులు ఆవేదన ...
- ఆర్య వైశ్యులకు అన్ని విధాల సహకరిస్తాం
- వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీ,మద్దిల గురుపమూర్తి
- ఆశీర్వదించండి అండగా ఉంటాం
- అభివృద్ధికి పాటు పడతాం
- ఆత్మీయ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే, అభ్యర్థులు గురుమూర్తి, మురళీధర్‌లు

**గూడూరు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర) :**

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ లను ఆశీర్వదించండి అండగా ఉండి, అభివృద్ధికి పాటుపడతామని తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గూడూరు పట్టణంలోని జివిస్టి రాయల్ కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు రాయకుండా నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా వైసిపి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ రాష్ట్ర సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి, గూడూరు పట్టణ రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి నాసిన నాగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 3000 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల్లో నిలిచిపోయారు అన్నారు. మీ ఇంట్లో అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న మగాడు దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆత్మీయ సభకు అధ్యక్షత వహించిన వైసిపి ఆర్యవైశ్య నాయకులు వాయుగుండ్ల నాగరాజు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐకాన్ గా జి ఎస్ రాయల్ దాతృత్వంతో నిర్మించిన టవర్ క్లాక్ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు దాతల నుండి నిధులు సేకరించి వారి కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం ఆర్యవైశ్యులను కించపరిచారున్నారు. ఇప్పటికైనా జి ఎస్ రాయల్ జ్ఞాపకార్థం వారి పేరును టవర్ క్లాక్ కు ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యులు సమిష్టిగా కోరారు. స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కచ్చితంగా పేరు ఉండేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు వాయుగుండ్ల సుధాకర్ రావు, నాయకులు చోళవరం గిరి, అన్నం మురళీధర్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో కరీంనగర్ డంపింగ్ యార్డ్

- తక్షణమే డంపింగ్ యార్డ్ దూరంగా తరలించాలి
- ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు

**కరీంనగర్, ఏప్రిల్ 13(శ్రీచక్ర):**

కరీంనగర్ పట్టణం, ఆటోనగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డు అభివృద్ధికి నోచుకోలేదని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ అన్నారు. జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ ను జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా ఛైర్మన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ లతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికంగా చెత్తను డంప్ చేయటంతో రాత్రి పూట నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగుతున్నాయని, నిత్యం చెత్త నుంచి మంటలు రావటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రజల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెత్తను పునర్వినియోగం చేయాలని లేదంటే డంపింగ్ యార్డును తరలించాలని ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి స్థానికుల ఆరోగ్యం కాపాడాలని వారు కోరుతున్నారు. చెత్త కాల్చటంతో పరిసరాల్లో కాలుష్యం పెరుగుతోందని దాని వల్ల ఎంతోమంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో రహదారి మొత్తం పొగతో కమ్ముకుపోయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ కాలుష్య కోరల్లో కమ్ముకుపోయి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని వారు ఆవేదన వ్యకం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం చట్ట రీత్యా నేరం అన్నారు. డంపింగ్ యార్డ్ లో పొగతో కళ్ల మంట, ఊపిరితిత్తులు డ్యామేజ్ కావడం లాంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని ఇప్పటికే పలువురు ఆసుపత్రుల పాలయ్యారని స్థానికులు తెలిపారని హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు వెల్లడించారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అధికారులపై మానవ హక్కుల కమీషన్ లో పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం ఛైర్పర్సన్ రాజేశ్వరి , తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ మాలెపు నారాయణ, కరీంనగర్ వైస్ ఛైర్మెన్ వెంకట రామ కృష్ణ, సిరిసిల్ల జిల్లా ఛైర్మెన్ వేణు కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బి. దత్తద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# పాక్‌లో హిందూ చారిత్రక ఆలయం కూల్చివేత

**ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్, ఏప్రిల్ 13(శ్రీచక్ర):**

అఖండ భారత దేశం నుంచి పాకిస్తాన్ నుంచి విడిపోయిన తర్వాత అనేక ప్రసిద్ధి హిందూ దేవాలయాలు ఆ దేశంలో ఉన్నాయి. అయితే వాటి పోషణ లేక కాలక్రమంలో కొన్ని ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. తాజాగా పాకిస్థాన్ ఆఫ్ఘన్ సరిహద్దు సమీపంలో ఓ హిందూ దేవాలయాన్ని కూల్చివేశారు. దీని స్థానంలో వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని అధికారులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి విషయాన్నీ ఓ జర్నలిస్టు బయట పెట్టడంతో ప్రపంచానికి తెలిసింది. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఒక చారిత్రక దేవాలయం ఉంది. భారతదేశం-పాకిస్థాన్ విభజన తర్వాత ఈ ఆలయాన్ని మూసివేశారు. ఇప్పుడు ఈ ఆలయాన్ని కూల్చివేసి ప్రస్తుతం ఇక్కడ వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ విషయమై పాక్ జర్నలిస్టు ఇబ్రహీం షిన్వారీ మాట్లాడుతూ.. కోటల్ బజార్‌లో ఓ దేవాలయం ఉండేదని చెప్పారు. విభజన తర్వాత స్థానిక హిందువులు భారతదేశానికి తరలి వెళ్లారు. అనంతరం ఈ ఆలయాన్ని మూసివేశారు. 1992లో అయోధ్యలో వివాదాస్పద కట్టడాన్ని కూల్చివేసినప్పుడు కొందరు వ్యక్తులు ఆలయాన్ని ధ్వంసం చేశారని అన్నారు. అంతేకాదు ఆయన తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆలయానికి సంబంధించిన కథలు విన్నామని గుర్తు చేసుకున్నారు. మరోవైపు ముస్లిమేతరుల మతపరమైన ప్రాముఖ్యత కలిగిన చారిత్రక కట్టడాలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పాకిస్థాన్ హిందూ దేవాలయ నిర్వహణ కమిటీ హరూన్ సర్బాడియాల్ అన్నారు. అదే సమయంలో లాండి కొటాల్ మార్కెట్‌లోని పాత దుకాణాల మరమ్మతులకు బిల్డర్‌కు ఎన్‌ఓసి జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఖైబర్ జిల్లాలో తమ వద్ద ప్రామాణికమైన, క్రమబద్ధమైన రెవెన్యూ రికార్డులు లేవని అధికారులే అంగీకరించడం ఆశ్చర్యకరం. ఆలయ స్థలంలో నిర్మాణం గురించి తనకు తెలియదని లాండి కోటల్‌కు చెందిన పట్వారీ జమాల్ అఫ్రిది అన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలంలో ఏ ఆలయం ఉన్నట్లు ఎటువంటి ప్రస్తావన లేదని చెప్పారు. మతపరమైన మైనారిటీల పట్ల ప్రభుత్వం తన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమైతే.. దేశంలోని అన్ని ప్రార్థనా స్థలాలు, చారిత్రక కట్టడాలు కనుమరుగవుతాయని ఆయన అన్నారు.




## 'భజే వాయు వేగం' మోషన్ పోస్టర్ విడుదల

గతేడాది 'బెదురులంక' సినిమాతో ప్రేక్షకులను అలరించాడు టాలీవుడ్ నటుడు కార్తికేయ. ఈ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం కార్తికేయ యూవీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'భజే వాయు వేగం' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.స్పీడుగా దూసుకుపోయే కారు, డిక్కీలో డబ్బుల మూటలతో ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగింది. ఇక ఈ సినిమాలో కార్తికేయ సరసన ఐశ్వర్య మీనన్ కథానాయికగా నటిస్తోంది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్ కూడా పూర్తయ్యింది. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.



# రామ్, జాన్వీలతో జగదేకవీరుడికి సీక్వెల్

- నేను చేయలేని పాత్రను తేజ చేశాడు
- చిరంజీవి మనోగతం

సౌత్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి హాజరయ్యారు. ఈ ఈవెంట్లో రాజీవ్ మసంద్ అడిగిన పలు ప్రశ్నలకు చిరు సమాధానం కూడా చెప్పాడు. ఈ నేపథ్యంలోనే 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ గురించి మాట్లాడుతూ చిరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రామ్ చరణ్ ఈ మధ్య ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన తో ఒక మూవీ ప్రారంభించాడు. ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తుంది. అయితే మూవీ లాంచ్ ఈవెంట్‌లో జాన్వీతో మాట్లాడుతున్నప్పుడు కొంచె భావోద్వేగంగా అనిపించింది. అమెని చూస్తున్నప్పుడు శ్రీదేవి గుర్తుకువచ్చింది. ఇండస్ట్రీ మంచి నటిని కోల్పోయింది. రామ్‌చరణ్, జాన్వీ కపూర్ 'జగదేక వీరుడు.. అతిలోక సుందరి' సీక్వెల్ తీస్తే చూడాలని ఉంది.' అంటూ చిరు వెల్లడించాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అలాగే హనుమాన్ ఫేమ్ తేజ సజ్జానిని ప్రశంసించాడు. తేజాను చూపిస్తూ 25 ఏళ్ల క్రితమే బాలనటుడి సినిమాలోకి రంగ ప్రవేశం చేశాడని, ఇంద్ర చిత్రంలో నటించాడని, ఇప్పుడు హనుమాన్ సినిమాలో నటించి అందరి ప్రేమలను పొందాడని కొనియాడారు. అతడికి టాలీవుడ్ లో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదని, తనని అభిమానిస్తూ, తన చిత్రాల్ని స్ఫూర్తిగా తీసుకొని హీరో అయ్యాడని, హనుమాన్ తో తనని తాను నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. 'నేను కూడా హనుమాన్ పై ఎప్పటి నుంచో సినిమా చేయాలని కున్నానని, కాను కుదరలేదని', తన ప్రయత్నానికి ముందే తేజా చేసి చూపించాడని చిరు మెచ్చుకున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. చిరు ప్రస్తుతం విశ్వంభర సినిమాలో నటిస్తున్నాడు. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో త్రిష కథనాయికగా నటిస్తుంది.



## మనోజ్ దంపతులకు పాప

టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్‌అభిమానులకు శుభవార్త. మంచు మనోజ్ దంపతులు తల్లిదండ్రులయ్యారు. శనివారం ఉదయం మంచు మౌనిక పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి సోషల్ మీడియాలో రాసుకోస్తూ.. మా ఇంట్లోకి చిన్న దేవత వచ్చింది. మనోజ్ -మౌనిక దంపతులు పాపకి జన్మనిచ్చారు. అన్నగా ధైరవ్ సంతోషంగా ఉన్నాడు. అప్పడే తనకి ఎంఎం పులి అనే నిక్ నేమ్ కూడా పెట్టాము. శివుడి ఆశీస్సులు ఈ ఫ్యామిలీపై ఉండాలని కోరుకుంటున్నాను అని మంచు లక్ష్మి రాసుకోచ్చింది.

# అపజయాల గురించి ఆలోచించను : రష్మిక

వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్లు నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**